ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ముస్లిం వెల్ఫేర్ జామా మసీద్ కమిటీ సభ్యులు

దర్గా అభివృద్ధికి కృషి

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 11: కేశంపేట మండలం సంతాపూర్ గ్రామ సమీపంలోని బూగూడెం (బీబీగూడ) దర్గా అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ ముస్లిం వెల్ఫేర్ జామా మసీద్ కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ శివారులో ఎకరా 5గుంటల భూమి ముస్లిం వెల్ఫేర్ కమిటీ పేరిట ఉందని, ఇక్కడ బూగూడెం (బీబీగూడ)పేరుతో ప్రసిద్ధిపొందిన దర్గా ఉందని తెలిపారు. మొహర్రం నెలలో పీర్లపండుగకు ముందు జరిగే ఉర్మేషరీఫ్ ఉత్సవాలు (పీర్ల పండుగ)కు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, మౌలిక వసతులు లేకపోవడం ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. వినతి అందజేసిన వారిలో కమిటీ అధ్యక్షుడు జమీల్ అహ్మద్, ఉపాధ్యక్షుడు రఫీఖ్ అహ్మద్, రజాక్‌షరీఫ్, మాజీ సర్పంచ్ అంజయ్య, సభ్యులు అబ్దుల్ సమద్, ఖయ్యూం, అబ్దుల్ రహీం, ఉస్మాన్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పోలేపల్లి గ్రామస్తులు

త్వరలో సమస్యలను పరిష్కరిస్తా

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 11: మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి శివారు నుంచి చంద్రాయాన్‌పల్లి శివారు వరకు డబుల్ రోడ్డు మంజూరైనా, ఇంత వరకు పనులు ప్రారంభించలేదని పోలేపల్లి గ్రామ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలేపల్లి, సింగంపల్లి, పోలేపల్లి గ్రామ ప్రజలు రవాణాకు ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిష్కారానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయించి, పనులు ప్రారంభమయ్యేలా చూడాలని విన్నవించినట్లు వారు పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు గ్రామ నాయకులు తెలిపారు. అనంతరం ఆమనగల్లు మున్సిపాలిటీలోని విద్యానగర్ కాలనీలో కరెంట్‌లో వోల్టేజ్ సమస్య వలన కాలనీలో పలు ఇండ్లల్లో ఎలక్ట్రిక్ పరికరాలు కాలిపోతున్నాయని కాలనీలో రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలో సీసీ రోడ్డు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విద్యానగర్‌కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రాలు అందజేసిన వారిలో మాజీ ప్రజాప్రతినిధులు బాలరాం, శ్రీనివాస్, వెంకటయ్య, విద్యానగర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాషా, ఉపాధ్యక్షుడు శేఖర్, కోశాధికారి సుదర్శన్ ఉన్నారు.

అపూర్వం ఆత్మీయ సమ్మేళనం

షాబాద్, ఆగస్టు 11: షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోవుల అంజయ్య, శశికాంత్‌రెడ్డి, సుమన్, శ్రీకాంత్‌రెడ్డి, నరసింహ, శేఖర్, అఫ్సర్, కరుణాకర్, రాజశేఖర్‌రెడ్డి, మల్లేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

డెంగ్యూతో బాలుడి మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆస్పత్రి ఎదుట చిన్నారి కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళన
- వైద్యుల నిర్లక్ష్యం లేదని, ప్లేట్‌లెట్స్ తగ్గడంతో వేరే దవాఖానకు తీసుకెళుతుండగా మరణించాడంటున్న వైద్యులు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11 : ఇబ్రహీంపట్నం మండలంలోని రాయపోల్ గ్రామానికి చెందిన మహేందర్ తన కుమారుడు ప్రజ్వల్(8నెలల)ను ఇబ్రహీంపట్నంలోని రవికృష్ణ చిన్నపిల్లల దవాఖానలో శనివారం మధ్యాహ్నం చేర్పించారు. డెంగ్యూ అని తెలిసినప్పటికీ డాక్టర్ అందుబాటులో రాకపోగా, నర్సులే వైద్యం చేశారని, దీంతో బాలుడి ప్లేట్‌లెట్స్ పూర్తిగా పడిపోయి ఆదివారం అపస్మారక స్థితిలోకి వెళ్లాడని బాలుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీంతో చేతులెత్తేసిన ఆస్పత్రి వైద్యులు నగరానికి తరలించాలని సూచించారని, వెంటనే బాలుడిని తండ్రి నగరానికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలో చనిపోయాడని తెలిపారు. దీంతో బాలుడి మృతికి దవాఖాన వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బాలుడి తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు ఆదివారం పెద్ద ఎత్తున మంచాల రోడ్డులోని ఆస్పత్రికి చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితి చక్కబెట్టారు. కాగా, ఆస్పత్రికి చెందిన డాక్టర్ అందుబాటులో లేకున్నప్పటికీ ఆస్పత్రిలో నర్సులే బాలుడికి వైద్యం చేశారని, ప్లేట్‌లెట్స్ పడిపోతున్నప్పటికీ పట్టించుకోలేదని, వీరి నిర్లక్ష్యం కారణంగానే తమ బాలుడు మృతిచెందాడని బంధువులు ఆరోపిస్తున్నారు. బాలుడి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని రాయపోల్ గ్రామస్తులు కోరుతున్నారు.

వైద్యుల నిర్లక్ష్యం లేదు..

దవాఖానలో బాలుడు మృతి చెందడానికి ప్లేట్‌లెట్స్ పడిపోవడమే కారణమని దవాఖాన డాక్టర్ కృష్ణ తెలిపారు. రాయపూర్ గ్రామానికి చెందిన ప్రజ్వల్ అనే బాలుడిని తమ ఆసుపత్రి తీసుకొచ్చారని పరీక్షలు చేయగా, డెంగ్యూ పాజిటివ్ వచ్చిందని పేర్కొన్నారు. చికిత్స అనంతరం ప్లేట్‌లెట్స్ పడిపోవడం వల్ల నగరానికి తీసుకెళ్లాల్సిందిగా సూచించామన్నారు. నగరానికి తరలించిన సమయంలో బాలుడు మృతి చెందాడని, ఇందులో వైద్యుల నిర్లక్ష్యం లేదన్నారు.

ఆస్పత్రి ఎదుట ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

వైభవంగా బోనాల ఉత్సవాలు

- ఊరేగింపు నిర్వహించి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించిన మహిళలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు

తుర్కయాంజాల్, ఆగస్టు 11: తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనంతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : మండల పరిధిలోని రాయపోల్‌లో ఆదివారం బోనాల ఉత్సవాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారితో పాటు బొడ్రాయికి బోనాలు సమర్పించారు. అలాగే ఎలిమినేడు గ్రామంలో పాత పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.

పెద్ద అంబర్‌పేట : మున్సిపాలిటీ పరిధి పెద్దఅంబర్‌పేట , కుంట్లూరు, తట్టిఅన్నారంతో పాటు శివారు కాలనీలో ఆదివారం ఘనంగా బోనాల నిర్వహించారు. గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి పూజలు చేశారు.

రాయపోల్‌లో బొడ్రాయికి బోనాలు సమర్పిస్తున్న గ్రామస్తులు

తుర్కయాంజాల్ : బోనాల వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ సునీల్

ఆరుట్లలో ఊర పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

మంచాల : మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని పోచమ్మ ఆలయంలో అంగరంగ వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊర పోచమ్మ అమ్మవారికి మహిళలు బోనాలతో నైవేద్యాన్ని సమర్పించారు. బోనాల ఉత్సవాల్లో వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

24 నుంచి కడ్తాల్‌లో బోనాల ఉత్సవాలు

కడ్తాల్, ఆగస్టు 11 : కడ్తాల్ మండల కేంద్రంలో నిర్వహించే బోనాల పండుగ ఉత్సవాలను విజయవంతం చేయాలని పోచమ్మతల్లి ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ నెల 24న కాటమయ్యస్వామి బోనాలు, 25న పెద్దమ్మతల్లి, మహాంకాళీబీరప్ప, ఈదమ్మతల్లి, మైసమ్మతల్లి, మాడేలుస్వామి బోనాలు, 26న ఉదయం 5 గంటలకు గ్రామ దేవత పోచమ్మ అమ్మ వారికి అభిషేకం, పూజలు, సాయంత్రం పోచమ్మతల్లి, మైసమ్మతల్లికి బోనాలు, 27న రేణుకఎల్లమ్మతల్లి బోనాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవాల నిర్వాహకులు తెలిపారు.

పెద్దఅంబర్‌పేట : హౌసింగ్ బోర్డు కాలనీలో బోనంతో బాలిక

పెద్దఅంబర్‌పేటలో..

మంచాల : ఆరుట్లలో బోనాలు ఊరేగిస్తున్న భక్తులు

పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ తట్టిఅన్నారంలో కౌన్సిలర్ దేవిడి గీతావేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బోనాలు నిర్వహిస్తున్న దృశ్యం

విజయోత్సవ ర్యాలీకి తరలిరండి..

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11: మాదిగల ఉపకులాలకు లబ్ధి చేకూర్చేందుకు 30సంవత్సరాలుగా పోరాడి విజయం సాధించి హైదరాబాద్‌కు వస్తున్న మందకృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలీకి లక్షలాదిగా తరలిరావాలని ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కృపేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన మాదిగల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాదిగలు, ఉపకులాల అభివృద్ధికి దోహదపడే ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఎంతో పోరాటం చేశారన్నారు. సుప్రీంకోర్టు ద్వారా చారిత్రాత్మకమైన విజయం సాధించి ఢిల్లీ నుంచి ఈనెల 13న హైదరాబాద్‌కు వస్తున్న మందకృష్ణ మాదిగకు ఘనస్వాగతం పలకాల్సిన అవసరం ఉందన్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి బషీర్‌బాగ్ మీదుగా బాబూజగ్జీవన్ రావు విగ్రహం వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్య వాదులు మాదిగలు, ఉపకులాలకు చెందినవారు భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా నాయకులు ప్రతాప్, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రవీణ్, వీరేశ్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రయ్య, శ్రీకాంత్, రమేశ్, మహేశ్, కృష్ణ పాల్గొన్నారు.

యువకుడిపై కత్తులతో దాడి

మాడ్గుల, ఆగస్టు11: యువకుడిపై కత్తులతో దాడి చేసిన ఘటన మండలంలో జరిగింది. సీఐ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఆర్కపల్లి గ్రామానికి చెందిన యాచారపు జగతయ్యగౌడ్, యాచారపు బిక్కయ్యగౌడ్, సుద్దపల్లి గ్రామానికి చెందిన పి. బాలరాజు గౌడ్, పాత కక్షలు మనసులో పెట్టుకొని వ్యూహం ప్రకారం శనివారం సాయంత్రం యాచారపు బిక్కయ్యగౌడ్.. లింగం మాదిగ ఇంటికి వెళ్లి ఇంటిలో లింగం తండ్రి రాములు తల్లి సాలమ్మ ఉండగా, లింగంను బయటికి తీసుకెళ్లాడు. వింజమూర్ గేటు వద్ద మద్యం తాగించి తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న లింగంపై దారి కాపుగాసిన యాచారపు జగతయ్యగౌడ్, బాలరాజు గౌడ్ సుద్దపల్లి గ్రామంలో కత్తులతో దాడి చేసి పారిపోయినట్లు చెప్పారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో ఉన్న పోలీస్‌లు లింగంను ఆసుపత్రికి తరలించారు. తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. ప్రస్తుతం లింగం హైద్రాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు.

సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

చేవెళ్ల టౌన్, ఆగస్టు, 11: హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్‌కుమార్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ హాసలు, బీసీ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచకపోవడం, మౌలిక సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలను చేస్తామని హెచ్చరించారు.

నూతన కమిటీ..

ఎస్సీ బాలుర హాస్టల్ అధ్యక్షుడు హరిచరణ్, కార్యదర్శి విశాల్, బీసీ బాయ్స్ కమిటీ అధ్యక్షుడు ఆదిత్య, కార్యదర్శి సందీప్ ఈ కార్యక్రమంలో సమీర్, చందు, భాష, హరి ప్రసాద్, రామ్ చరణ్, నితిన్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

మొయినాబాద్, ఆగస్ట్ 11: మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో నిర్వహించిన సురంగల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. గ్రామానికి చెందిన యువ నాయకుడు సీతారాంరెడ్డి స్పాన్సర్‌గా ముందుకు రాగా, బేగరి వినోద్ కుమార్, బండారి విజయ్‌లు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆరు జట్లు పాల్గొనగా, ఆదివారం జరిగిన ఫైనల్‌లో జేసీబీ జగన్ జట్టు, సందీప్ సిరి జట్టు తలపడ్డాయి. ఇందులో సందీప్ సిరి జట్టు, జేసీపీ జగన్ జట్టుపై విజయం సాధించింది. విజేతగా నిలిచిన సందీప్ సిరి జట్టుకు షీల్డ్‌తో పాటు రూ. 20వేల నగదు, ద్వితీయ స్థానంలో నిలిచిన జేసీపీ జగన్ జట్టుకు షీల్డ్‌తో పాటు రూ.10లు నగదును బహుమతిగా స్పాన్సర్ గుమ్మాల సీతారామరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వివిధ జట్ల కెప్టెన్లు బొర్ర జగన్, ఎర్రోళ్ల రామచందర్, సందీప్, కిట్టు, సురేశ్, బాల్‌రాజ్, గ్రామ యువ నాయకులు కె.నారాయణరెడ్డి, మహేశ్ రెడ్డి, విగ్నేశ్ రెడ్డి, అనిల్, బి.చిన్న, మల్లేశ్, సాయి కిరణ్‌రెడ్డి, చేగూరి మధుసూదన్‌గౌడ్, ఎర్రోళ్ల చిన్న, శ్రీకాంత్, సోమ జ్ఞానేశ్వర్, జనార్దన్, సాయి కుమార్‌గౌడ్, యాలాల సందీప్‌రెడ్డి, విజయ్‌గౌడ్, ఎన్ పవన్ కుమార్‌రెడ్డి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాల శుద్ధి

మొయినాబాద్, ఆగస్టు 11 : స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం హిమాయత్‌నగర్ చౌరస్తాలోని మహనీయుల విగ్రహాలను శుభ్రపరచడం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాశ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేశ్, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సుధీంద్ర, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజమల్లేశ్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల నాయకులు, మోర్చా నాయకులు, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

వ్యర్థాలను పారబోస్తే చర్యలు

చికెన్ షాప్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చిన సంబంధిత అధికారులు

యాచారం, ఆగస్టు 11 : మండల కేంద్రంలో ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ శనివారం ఐదుగురిని గాయపరచిన విషయం తెలిసిందే. దీంతో కుక్కల దాడుల నుంచి ప్రజలను రక్షించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పిచ్చికుక్కలు విజృంభించడానికి ప్రధాన కారణం చికెన్, మటన్ షాపుల నుంచి వెలువడే వ్యర్థాలేనని అధికారులు గుర్తించారు. దీనికి తగిన చర్యలు తీసుకునేందుకు అధికారులు రంగంలోకి దిగారు. ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, కారోబార్ శరణం మండల కేంద్రంలో ఉన్న అన్ని మటన్, చికెన్ షాప్‌ల నిర్వాహకులకు ఆదివారం నోటీసులు అందజేశారు. చికెన్, మటన్ షాపుల నుంచి వెలువడిన వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా వేయడంతోనే వీధి కుక్కలు వాటిని తింటున్నాయని, దీంతో జనాలపై దాడులు చేసి గాయపరుస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య తెలిపారు. చికెన్ వ్యర్థాలను రాత్రి పూట కంపచెట్లు, కల్వర్టుల కింద పారబోస్తున్నారని పేర్కొన్నారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వ్యాపారులపై చర్యలు తీసుకొని షాపులను సీజ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు.

రక్తదానంతో ప్రాణాలను కాపాడొచ్చు

రక్తం దానం చేసిన దాతలకు సర్టిఫికెట్ అందజేస్తున్న వైద్యులు

చేవెళ్ల టౌన్, ఆగస్టు 11 : రక్తదానం చేయడం వల్ల మరో నిండు ప్రాణాని కాపాడవచ్చని పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో గాంధీ దవాఖాన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో 100 మంది దాతల నుంచి 100 యూనిట్స్ రక్తం సేకరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు, రక్త దాతలు పాల్గొన్నారు.

నైపుణ్యంతో ఉపాధికి భరోసా

పెద్ద అంబర్‌పేట, ఆగస్టు 11: విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను పెంచుకోవాలని పల్లవి విద్యాసంస్థల చైర్మన్ మల్క కొమురయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులోని పల్లవి ఇంజినీరింగ్ కాలేజీలో ఇంజినీరింగ్, ఎంబీఏ చదువుతున్న ఫైనల్ ఇయర్ విద్యార్థులకు స్కిల్ దునియా కంపెనీ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించగా 18 మంది విద్యార్థులు 5 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారు. విద్యార్థులు ఉత్తమ వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివితే ఉద్యోగాలు సులువుగా సాధించవచ్చని, ఎప్పటికప్పుడు సాంకేతికతను వినియోగించుకుంటూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవీన్‌కుమార్, కాలేజీ ప్రిన్సిపాల్ రాజు, డైరెక్టర్ శేషగిరిరావు, ఏవో శ్రీధర్, కాలేజీ ప్రతినిధులు రాజేందర్‌రెడ్డి, విశ్వ ప్రకాశ్‌బాబు, సాయి హరీశ్, స్రవంతి, కవిత, రమ్య, నవ్య, జ్యోతి ర్మయి, ప్రియంవధ పాల్గొన్నారు.

ప్రాణదాతలుగా నిలవాలి

రక్తదానం చేస్తున్న యువకులు

షాబాద్, ఆగస్టు 11: గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని నాగర్‌గూడ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ అన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ శ్రీ చైతన్య పాఠశాలలో వికారాబాద్‌కు చెందిన ప్రభుత్వ దవాఖాన వైద్యులతో కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 34 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి రక్తం అందించి ప్రాణాలు కాపాడాలని చెప్పారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులు 10 మంది రక్తదానం చేసినట్లు చెప్పారు. సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ దవాఖాన వికారాబాద్‌కు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తాళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ పాండు, యువకులు రాజశేఖర్, రాఘవేందర్ ముదిరాజ్, శ్రీనివాస్, విక్రమ్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మహిపాల్ యాదవ్, వెంకటస్వామి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కుక్కల దాడిలో మేకల మృతువాత

కుక్కల దాడిలో మృతి చెందిన మేకలు

కడ్తాల్, ఆగస్టు 11: వీధి కుక్కల దాడిలో మేకలు మృతి చెందిన ఘటన తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బైండ్ల నర్సింహ తన వ్యవసాయం పొలంలోని దొడ్డిలో ఉన్న మేకలు, గొర్రెలపై ఆదివారం కుక్కలు దాడిచేశాయి. ఇది గమనించిన నర్సింహ వాటిని తరిమేయగా అప్పటికే నాలుగు మేకలు చనిపోయినట్లు రైతు వాపోయాడు. గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, సంబంధిత అధికారులు కుక్కలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

గౌడ సంఘం జిల్లా నాయకుడి మృతి

కడ్తాల్, ఆగస్టు 11: గౌడ సంఘం జిల్లా నాయకుడు కందికంటి రాములుగౌడ్ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గౌడ సంఘం, వివిధ పార్టీలకు చెందిన నాయకులు మండల కేంద్రంలో రాములుగౌడ్ మృతదేహానికి నివాళులర్పించారు. వీరితో పాటు డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, గౌడ సంఘం జిల్లా నాయకుడు నారాయణ గౌడ్, యాదయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ లక్షీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, జహంగీర్‌అలీ, వెంకటయ్యగౌడ్, ఆసిఫ్‌అలీ, వెంకటేశ్, రాజాగౌడ్, విష్ణువర్ధన్, యాదయ్య, మల్లేశ్‌గౌడ్, రాఘవేందర్, రాజేందర్‌గౌడ్, రమేశ్, కేశవులు, శ్రీరాములు, మహేశ్, రవి, భాస్కర్, పాండు ఉన్నారు.